# ముగిసిన ఎప్‌సెట్ కౌన్సెలింగ్



కౌన్సెలింగ్‌ను పర్యవేక్షిస్తున్న డైరెక్టర్ బాలునాయక్

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో జరుగుతున్న మొదటి విడత ఎప్‌సెట్ కౌన్సెలింగ్ మంగళవారంతో ముగిసింది. చివరిరోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌన్సెలింగ్ కొనసాగింది. ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలు నాయక్ పర్యవేక్షణలో ఉద్యోగులు విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించి రసీదులు అందజేశారు. మొత్తం 450 మందికిగాను 353 మంది హాజరయ్యారు.

## పరిశోధనలపై విభాగాల వారీగా సమీక్ష



అధ్యాపకులకు పరిశోధన గురించి చెబుతున్న విద్యార్థిని

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఆర్అండ్‌డీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రీసెర్చ్ స్కాలర్స్ పరిశోధనలపై సమీక్షించారు. విభాగాల వారీగా జరిగిన ఈ సమీక్షలో పీహెచ్‌డీ చేస్తున్న 69మంది స్కాలర్స్ తమ పరిశోధనల వివరాలను అధ్యాపకులకు వివరించారు. రెక్టార్ డాక్టర్ ఎ.దామోదరం ఈ సమావేశాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌డీ డైరెక్టర్ డాక్టర్ టి.సత్యసావిత్రి, సమన్వయకర్త డాక్టర్ ఎ.ఉమ, డాక్టర్ అనితషీల, డాక్టర్ మాధవీకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్స్ ర్యాటిఫికేషన్ నేటి నుంచి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ గుర్తింపు పొందిన ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రిన్సిపల్స్ నియామకానికి బుధవారం నుంచి రెండురోజుల పాటు వర్సిటీలో ర్యాటిఫికేషన్(ధ్రువీకరణ) జరగనుంది. నిజనిర్ధారణ కమిటీ(ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీల్లో మొత్తం 36 కళాశాలల్లో ప్రిన్సిపల్స్ లేకపోవడాన్ని గుర్తించారు. ఆయా కళాశాలల నుంచి వివరణ తీసుకున్న వర్సిటీ అధికారులు ఇప్పటికే అప్పిలేట్ కమిటీ పరిశీలన పూర్తి చేసి ప్రిన్సిపల్స్ పోస్టుల భర్తీకి అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు.

నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్టీయూ)లో చదువుకుంటున్న సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాల విద్యార్థులకు మనదేశంతోపాటు జపాన్‌లోనూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి గతేడాది జపాన్ పర్యటనలో కిటాక్యూషు నగరంతో స్నేహ, సహకార ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా టోక్యో కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఎల్ఎస్ పార్టనర్స్. కెరీర్ కన్సల్టెంట్ సంస్థలతో జేఎన్‌టీయూ అధికారులు లెటర్ ఆఫ్ ఇండెంట్‌ను జనవరిలో కుదుర్చుకున్నారు. విద్యార్థుల్లో ఆసక్తి కలిగినవారికి జపాన్‌లో సెమీ కండక్టర్లు,

త్రీడీ-డిజైన్, ఇంజినీరింగ్ రంగాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

**అక్కడి భాష, సాంకేతిక అంశాలపై అవగాహన..** జపాన్‌లోని పరిశ్రమలు, ఐటీ సంస్థల్లో ఉద్యోగులుగా, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా వెళ్లాలనుకునే విద్యార్థులకు జపనీస్ భాషను కొద్దినెలల నుంచి నేర్పిస్తున్నారు. ఇందుకోసం ఆ భాష నిపుణులను, శిక్షకులను నియమించారు. వీరు సులభంగా భాష నేర్పించడం, మాట్లాడటంపై అవగాహన కల్పిస్తున్నారు. ఐక్యూ, ఈక్యూ, వ్యక్తిత్వం, ప్రవర్తన శైలిపై వివరిస్తున్నారు. జపాన్ భాషపై ఆసక్తి కల్పించేందుకు అక్కడి సాహిత్యాన్ని పరిచయం చేస్తున్నారు. టోక్యో సహా ఇతర నగరాల్లో జీవనశైలి, పనితీరు, పరిశ్రమలు, ఐటీరంగంలో కంపెనీలు, తెలంగాణలో జపాన్ సంస్థలు చేపట్టిన ప్రాజెక్టులపై అవగాహన కలిగేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను ప్రదర్శిస్తున్నారు.

ప్రారంభించారు. వీసీ ప్రొ.టీకేకేరెడ్డి జపాన్ కన్సల్టెంట్ ప్రతినిధులతో ఈ అంశంపై మాట్లాడారు. క్యాంపస్‌లోనే శిక్షణ కేంద్రం ఉంటే విద్యార్థులకు సులభంగా ఉంటుందని, ప్రత్యేక తరగతులు కూడా నిర్వహించుకోవచ్చని భావిస్తున్నారు.



జేఎన్‌టియూ వీసీతో ఉజ్బెకిస్తాన్ ప్రతినిధుల బృందం

**హైదరాబాద్ సిటీ, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) :** తాష్కెంట్‌లోని కిమ్యో అంతర్జాతీయ విశ్వవిద్యాలయం (కేఐయూటీ) ప్రతినిధుల బృందం మంగళవారం జేఎన్‌టీయూను సందర్శించింది. కేఐయూటీ రెక్టార్ అక్మల్ అల్లకూలివ్, డైరెక్టర్ షోఖ్ జహోన్ ఎల్మురోడోవ్ నేతృత్వంలో వచ్చిన బృందానికి జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి స్వాగతం పలికారు. ఉజ్బెకిస్తాన్‌లోని తమ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం 70,000 మందికిపైగా విద్యార్థులు ఉన్నారని, తాష్కెంట్, సమర్‌ఖండ్, నమంగన్ నగరాల నుంచి వర్సిటీ కార్యకలాపాలను నిర్వహిస్తుందని కేఐయూటీ ప్రతినిధులు వివరించారు. కేఐయూటీ అందిస్తున్న ప్రోగ్రామ్‌లు, అధ్యాపకులు, విద్యార్థుల అభివృద్ధి కోసం జేఎన్‌టీయూ మార్గదర్శకత్వం (మెంటార్ షిప్) చేయా

# జేఎన్‌టీయూహెచ్‌లో పరిశోధన సమీక్ష సమావేశం



విద్యార్థులతో మాట్లాడుతున్న రెక్టార్ దామోదరం

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో పరిశోధన, అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం వివిధ విభాగాలకు చెందిన పరిశోధక విద్యార్థుల కోసం 'పరిశోధనా సమీక్ష సమావేశం' నిర్వహించారు. 8 విభాగాల నుంచి 69 మంది పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. రెక్టార్ ఏ. దామోదరం పరిశోధక విద్యార్థులతో మాట్లాడారు. ఆర్‌అండ్‌డీ విభాగం డైరెక్టర్ సత్యసావిత్రి, కో- ఆర్డినేటర్ ఉ-

# జేఎన్‌టీయూను సందర్శించిన ఉజ్బెకిస్తాన్ వర్సిటీ అధికారులు

బాలానగర్: ఉజ్బెకిస్తాన్ దేశంలోని తాష్కెంట్ కిమ్యో అంతర్జాతీయ విశ్వవిద్యాలయం(కేఐయూటీ) రెక్టార్ అక్మల్ అల్లకూలీవ్, డైరెక్టర్ షోఖ్‌జహన్ ఎల్ముర్డోవ్‌తో కూడిన ప్రతినిధి బృందం మంగళవారం జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి టి. కిషన్‌కుమార్ రెడ్డిని కలిసింది. ఉజ్బెకిస్తాన్‌లో మొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయం తమదేనని తెలిపారు. 2018లో స్థాపించిన విశ్వవిద్యాలయంలో 70 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్సిటీ అభివృద్ధికి సంబంధించి మార్గదర్శకత్వం కోరడానికి వచ్చినట్లు తెలిపారు. స్టార్టప్‌ల గురించి (జే-టీబీఐ) టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌ను సందర్శించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ ఎ. దామోదరం, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధన సమీక్షా సమావేశాలు నిర్వహణ



సమావేశంలో పాల్గొన్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 30 (ఆంధ్రప్రభ) : జేఎన్‌టీయూహెచ్ పరిశోధన, అభివృద్ధి విభాగం (ఆర్‌అండ్‌డీ సెల్) ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన పరిశోధక విద్యార్థుల కోసం మంగళవారం పరిశోధన సమీక్షా సమావేశాలు (రిసెర్చ్ రివ్యూ మీటింగ్స్-ఆర్ఆర్ఎంలు) నిర్వహించారు. ఈ సమావేశాలకు ఎనిమిది విభాగాలకు చెందిన 69 మంది పరిశోధక విద్యార్థులు హాజరయ్యారు. జేఎన్‌టీయూహెచ్ రెక్టర్ డాక్టర్ ఎ. దామోదరం సమావేశాలు జరుగుతున్న విభాగాలను సందర్శించి పరిశోధక విద్యార్థులతో మాట్లాడారు. ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ డాక్టర్ టి. సత్యసావిత్రి సమావేశాలను నిర్వహించగా, కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. ఉమ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్‌కుమార్ రెడ్డి పరిశోధక విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరిశోధనలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నేటితో ఇంజినీరింగ్ వెబ్ ఆప్షన్ల గడువు పూర్తి

## 3 లేదా 4న మాక్ సీట్ల కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ధ్రువపత్రాల కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు కళాశాలలు, కోర్సులు ఎంచుకునే వెబ్ ఆప్షన్ల గడువు బుధవారం అర్ధరాత్రికి ముగియనుంది. మొత్తం 93,046 మంది ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోగా... వారిలో 89,516 మంది మాత్రమే హాజరయ్యారు. వారిలో మంగళవారం సాయంత్రం నాటికి 75,720 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్నారు. కన్వీనర్ కోటా కింద బీటెక్ సీట్లు 89,252 ఉన్నాయి. ఈ నెల 3 లేదా 4వ తేదీన మాక్ సీట్ల కేటాయింపు జరగనుంది. దాంతో విద్యార్థులు తమ ర్యాంకుకు ఎక్కడ సీట్లు వస్తుందో ప్రాథమికంగా నిర్ణయానికి రావొచ్చు. అంతే కాకుండా వెబ్ ఆప్షన్లు మార్చుకోవచ్చని ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు.